బాబోయ్.. టిప్పర్..!

మొన్న డివైడర్‌కు గుద్దుకుంది..
నిన్న శిలాఫలకాన్ని ఢీకొంది..
అతి వేగమే కారణం..
ప్రజలను భయపెడుతున్న బొగ్గు టిప్పర్లు
పట్టించుకోని సింగరేణి, పోలీస్ అధికారులు

కూలిన శిలాఫలకం

శిలాఫలకాన్ని ఢీకొన్న టిప్పర్

ప్రజలకు హెచ్చరిక..! నడి రోడ్డుపై బొగ్గు టిప్పర్లు జెట్ స్పీడ్‌తో పరుగులు పెడుతున్నాయి. వాటికి బ్రేకులు ఉన్నాయో, లేదో.. ఉన్నా, పడుతున్నాయో లేదో..! ఎందుకంటే, టేకులపల్లిలో మొన్న ఓ టిప్పర్ వేగంగా వెళ్తూ రోడ్డు డివైడర్‌ను గుద్దుకుంది. నిన్న ఇదే టేకులపల్లిలో మరో టిప్పర్ ఓ శిలాఫలకాన్ని ఢీకొంది. ఇవే టిప్పర్లు.. ఇదే వేగంతో ఏదేని వాహనం మీదకుగానీ, వ్యక్తుల మీదకుగా గానీ దూసుకెళ్ల ఉంటే.. ఏం జరిగేదో ఊహించండి. 'పోలీసులు చూసుకుంటారు. సింగరేణి అధికారులు గమనిస్తుంటారు' అనే భ్రమ లేవీ పెట్టుకోకండి. కళ్లెం లేని గుర్రాల మాదిరిగా ఈ టిప్పర్లు దౌడు తీస్తుండడానికి అసలు కారణం.. ఈ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడమేనని ప్రత్యేకించి చెప్పాలంటారా..?!

టేకులపల్లి, జూన్ 24: టిప్పర్ వస్తున్నదంటేనే.. 'బాబోయ్..' అనుకుంటూ, టేకులపల్లి మండల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మొన్న ఆదివారం, నిన్న సోమవారం.. జనాలను టిప్పర్లు భయపెట్టాయి. నిన్న సోమవారం ఉదయం పది గంటల సమయంలో.. కేవోసీకి చెందిన బొగ్గు టిప్పర్ అతి వేగంతో వెళ్తూ, టేకులపల్లిలోని బోడు రోడ్డు సెంటర్‌లోగల సెంట్రల్ లైటింగ్ ప్రారంభ శిలాఫలకాన్ని ఢీకొంది. ఆ శిలాఫలకం పూర్తిగా ధ్వంసమైంది. మొన్న ఆదివారం ఇదే బోడు రోడ్డు సమీపంలో డివైడర్‌ను వేగంగా వెళ్తున్న టిప్పర్ ఢీకొంది. ఈ రెండు ప్రమాదాలు జరిగినప్పుడు ఆ రోడ్డు రద్దీగా ఉంది. కాకపోతే, ఆ రెండు ప్రమాద స్థలాల్లో మనుషులెవరూ, వాహనాలేవీ లేకపోవడంతో ముప్పు తప్పింది. ఒకవేళ ఉన్నట్లయితే ఏం జరిగేదో ఊహించండి.

అధికారులు పట్టించుకోరా..?

కొత్తగూడెం–ఇల్లెందు ప్రధాన రహదారి మీద బోడు రోడ్డు సెంటర్ ఉంది. టేకులపల్లి లోని 36 పంచాయతీల నుంచి ప్రజలు ఏవేవో పనుల మీద బోడు సెంటర్‌కు రోజూ వస్తుంటారు. అన్ని రకాల దుకాణాలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు ఇక్కడే ఉన్నాయి. అందుకే ఈ బోడు రోడ్డు నిత్యం అత్యంత రద్దీగా ఉంటున్నది. కోయగూడెం ఉపరితలగని నుంచి బొగ్గు టిప్పర్లు ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటాయి. ఇవి రోజుకు దాదాపుగా 400 ట్రిప్పులు నడుస్తుంటాయి. బోడు రోడ్డు సెంటర్‌లో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి దుకాణాలు రోడ్డు మీదకు ఉన్నాయి. స్థలం లేకపోవడంతో రోడ్డు మీదనే వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఇలా కుంచించుకుపోయిన, రద్దీగా ఉన్న రోడ్డుపై టిప్పర్లు రేసు గుర్రాల్లా దౌడు తీస్తున్నాయి. దీని ఫలితంగానే ఇలా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ''వీటి వేగానికి కళ్లెం వేయాల్సిన బాధ్యతగల పోలీస్, సింగరేణి అధికారులు.. ఇలా వరుస ప్రమాదాలు జరుగుతున్నా ఎందుకు ఊరుకుంటున్నారు..? చోద్యం చూస్తూ ఎలా ఉండగలుగుతున్నారు..?'' ఇవి ఇక్కడి ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు. అధికారులు జవాబు ఇవ్వాల్సిన ప్రశ్నలు.

అశ్వారావుపేటలో గాలి వాన

పంచాయతీ కార్యాలయం వద్ద విరిగిపడిన చెట్టు

చండ్రుగొండ : వర్షానికి వరిపోలాల్లో చేరిన వర్షపు నీరు

అశ్వారావుపేట టౌన్, జూన్ 24: మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటల్లోకి వరద నీరు చేరుతున్నది. పట్టణంలో సోమవారం ఉదయం మోస్తరు వర్షం కురిసింది. ఈదురు గాలులకు స్థానిక పాత పంచాయతీ కార్యాలయం వద్ద చెట్లు విరిగి పడడంతో విద్యుత్ వైర్లు తెగాయి. దీంతో ఈ ప్రాంతంలో గంటల తరబడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

చండ్రుగొండలో..

చండ్రుగొండ, జూన్ 24: మండలవ్యాప్తంగా సోమవారం తెల్లవారుఝాము నుంచి ఉదయం వరకు మోస్తరు వర్షం కురిసింది. వాగులు, వంకల్లోకి నీరు చేరింది. వరి నారు మళ్లు మునిగాయి.

మూల మలుపులు.. ప్రమాదాలకు పిలుపులు

ఆళ్లపల్లి, జూన్ 24: మండలంలోని మర్కోడు, ఆళ్లపల్లి, కొత్తగూడెం వెళ్లే ప్రధాన రహదారి వెంట మలుపులు ఉన్నాయి. వర్షకాలం కావడంతో మూలమలుపుల వద్దచెట్లు ఏపుగా పెరిగి వచ్చి, పోయే వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మర్కోడు, ఆళ్లపల్లి డబుల్ రోడ్డు అయినప్పటికీ బ్రిడ్జి వద్ద, మూలమలుపుల వద్ద చెట్టుకొమ్మలు పెరిగి రోడ్డును కప్పేస్తున్నాయి. దీంతో ద్విచక్ర వాహనదారులకు పలుమార్లు ప్రమాదాలు జరిగిన ఘటనలు కూడా ఉన్నాయి. రోడ్లకు ఇరువైపుల చెట్లు పెరిగి ఉన్నందున వర్షకాలం కావడంతో ప్రమాదం పొంచి ఉందని వాహనదారులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు మూలమలుపుల వద్ద ఏపుగా పెరిగిన చెట్లను తొలగించాలని కోరుతున్నారు.

ఆళ్లపల్లి రహదారిలో ఏపుగా పెరిగి రోడ్డుకు తాకిన చెట్లు

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

ఘటనా స్థలంలో పరిశీలిస్తున్న డీఎస్పీ

రామవరం, జూన్ 24: కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టిన ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురికి గాయాలయ్యాయి. రుద్రంపూర్ ఫిల్టర్‌బెడ్ వద్ద విజయవాడ– జగ్దల్‌పూర్ జాతీయ రహదారిపై సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. చుంచుపల్లి మండలం పెనగడప పీహెచ్‌సీ డాక్టర్ నేహా అమ్రిన్ పెనగడప నుంచి రుద్రంపూర్ మీదుగా కొత్తగూడేనికి కారులో వెళ్తున్నారు. అదే సమయంలో కొత్తగూడెం నుంచి చండ్రుగొండకు ఆటోడ్రైవర్ తవల్‌పాషా ప్రయాణికులతో వెళ్తున్నారు. రుద్రంపూర్ ఫిల్టర్‌బెడ్ వద్ద కారు అదుపు తప్పి ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాంపురం గ్రామానికి చెందిన వేముల ధనలక్ష్మి రెండు కాళ్లు, కుడిచేయి విరిగింది. పద్దం పెంటయ్య తల, కాలుకు తీవ్రగాయాలు కావడంతో వీరిద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. చింతా సుజాత, కంచర్ల వెంకటేశ్వర్లు, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. ధనలక్ష్మిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను స్వయంగా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

భద్రాచలం, జూన్ 24: భద్రాద్రి దివ్యక్షేత్రంలో సోమవారం అంతరాలయంలోని ధృవమూర్తులకు బెంగుళూరు భక్తులు రూ.30లక్షలతో తయారు చేయించి, సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక తొడుగులను అర్చకులు ధరింపజేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం, నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి బేడా మండపంలో కల్యాణం జరిపారు.

బాధ్యతలు స్వీకరించిన రామాలయ ఈవో

భద్రాచలం, జూన్ 24: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా వరంగల్ దేవాదాయ శాఖలో డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంతరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం దేవస్థానం ఈవోగా విధులు నిర్వహిస్తున్న రమాదేవి వ్యక్తిగత పనుల నిమిత్తం ఈ నెల 21 నుంచి 30 వరకు సెలవుపై వెళ్లిన విషయం తెలిసిందే. దీంతో శ్రీకాంతరావును ఇన్‌చార్జిగా ఈవోగా నియమిస్తూ దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్తంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాలయాలను సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు ఆయనకు లక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం, స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. ఆయన వెంట దేవస్థానం ఈఈ రవీందర్‌రాజు, ఆలయ ప్రధానార్చకులు అమరవాది విజయరాఘవన్, పాడిచేటి సీతారామానుజాచార్యులు, దేవస్థానం పర్యవేక్షకులు లింగాల సాయిబాబా తదితరులు ఉన్నారు.

నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించుకోవాలి

ఏరియాలో పర్యటిస్తున్న సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) వెంకటేశ్వరరెడ్డి

మణుగూరు టౌన్, జూన్ 24: నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించుకుని బొగ్గు ఉత్పత్తి వార్షిక లక్ష్యాలను రక్షణతో కూడి సాధించాలని సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) జీ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఏరియా జీఎం దుర్గం రాంచందర్‌తో కలిసి ఓసీ–2,4 గనులను సందర్శించి బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలుగకుండా ఓపెన్‌కాస్ట్ గనుల్లో చేరే వర్షపు నీటిని డిపార్ట్‌మెంటల్ ఔట్ సోర్సింగ్ ద్వారా బయటకు పంపే విధంగా సరిపడా మోటార్లు కండిషన్లు ఉండేలా సంబంధిత బాధ్యులు చర్యలు తీసుకోవాలన్నారు.

ఇంటింటి ఫీవర్ సర్వే

పినపాక , జూన్ 24: మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో పినపాక పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ దుర్గాభవాని ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు.

జనుము, పచ్చిరొట్టతో మిర్చికి ప్రయోజనం

టేకులపల్లి, జూన్ 24: మిర్చి సాగుకు ముందుగా జనుము, పచ్చిరొట్ట ఎరువును వాడితే నేల సారవంతంగా మారుతుందని, మంచి దిగుబడి వస్తుందని ఏవో అన్నపూర్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనుము విత్తనాలు సబ్సిడీతో విక్రయానికి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

చండ్రుగొండ, జూన్ 24: కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ను రద్దు చేయాలన్న డిమాండుతో ఈ నెల 26న కలెక్టరేట్ ఎదుట ధర్నాకు ఇఫ్టూ పిలుపునిచ్చింది. ఈ ధర్నా పోస్టర్‌ను స్థానిక ప్రధాన సెంటర్‌లో సోమవారం జిల్లా నాయకుడు కూరాకుల నరసింహారావు ఆవిష్కరించారు.

నేడు మండల స్థాయి సమీక్ష

దుమ్ముగూడెం, జూన్ 24: దుమ్ముగూడెం ఎంపీడీవో కార్యాలయంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ మంగళవారం ఉదయం 10.30 గంటలకు మండల స్థాయి అధికారులతో సమీక్షిస్తారని ఎంపీడీవో సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

ఆలయంలోని హుండీ చోరీ

చండ్రుగొండ, జూన్ 24: ఆలయంలోని హుండీ ఆదాయాన్ని దొంగ(లు) చోరీ చేశారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ బాధ్యులు తెలిపిన వివరాలు... మండలంలోని రేపల్లెవాడలోని కోదండ రామాలయంలోకి ఆదివారం తెల్లవారుఝామున దొంగలు చొరబడ్డారు. హుండీని పంట చేలల్లోకి తీసుకెళ్లి, అక్కడ తాళం పగుల గొట్టి కానుకలను కాజేశారు. సుమారు రూ.60వేల వరకు ఉంటుందని అంచనా. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు, బాధ్యులు తెలిపారు.

తహసీల్దార్‌కు వినతి

దమ్మపేట, జూన్ 24: వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఇవ్వాలన్న డిమాండుతో వ్యవసాయ కార్మిక సంఘం(ఇఫ్టూ) నాయకులు సోమవారం తహసీల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. రాము, ముత్యాలరావు, దుర్గక్క, బండి ఆదినారాయణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

అడవి పంది మాంసం స్వాధీనం

దమ్మపేట, జూన్ 24: అడవి పంది మాంసాన్ని అటవీ అధికారులు స్వాధీనపర్చుకున్నారు. దమ్మపేట ఫారెస్ట్ రేంజర్ కరుణాకర్ తెలిపిన వివరాలు... అశ్వారావుపేట మండలం అచ్యుతాపురం శివారులోని తోటల్లో సోమవారం అడవి పంది మాంసం విక్రయిస్తున్నారన్న సమాచారంతో అక్కడకు అటవీ సిబ్బంది వెళ్లారు. వీరిని చూసిన ఆ మాంసం విక్రేతలు మాంసాన్ని, మోటర్ సైకిల్‌ను వదిలేసి పారిపోయారు. బీముడుగూడెం శివారులో అడవి పందిని వేటాడి చంపినట్లుగా సిబ్బంది తెలుసుకున్నారు.

బాలికపై లైంగికదాడికి యత్నం

బూర్గంపాడు, జూన్ 24: బాలికపై లైంగికదాడి యత్నం ఘటనలో బూర్గంపాడు పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సారపాకలోని ఓ కాలనీకి చెందిన బాలిక ఆడుకుంటూ ఉండగా బీహార్ రాష్ట్రానికి చెందిన కుండల్రామ్ తినుబండారాలు ఆశ చూపించి లైంగిక దాడికి యత్నించాడు. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశామని, బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై సుమన్ తెలిపారు.

కుష్ఠు రోగులకు సరుకుల పంపిణీ

చుంచుపల్లి, జూన్ 24: మండలంలోని విద్యానగర్‌కాలనీలో క్రీస్తు సంఘం తాడేపల్లిగూడెంకు చెందిన మహాలక్ష్మి సహకారంతో పాల్వంచ న్యూలైఫ్ సొసైటీ చైర్మన్ సాలి భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అంతర్జాతీయ సువార్తికులు సహదేవ్ సమక్షంలో సుమారు 30మంది కుష్ఠు రోగులకు మూడు క్వింటాళ్ల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కుమార్ రత్నం, వి.సహనసీల్, పాల్ జరోషి, వేణు, విజయ్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

పినపాక , జూన్ 24 మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ ఈబయ్యారం అడ్డరోడ్‌లో సోమవారం డ్రైనేజీ పనులను డీఎల్పీవో సుధీర్‌కుమార్ ప్రారంభించారు. రోడ్డుకిరువైపులా డ్రైనేజీలను ఆక్రమించుకున్న దుకాణాదారులను ఖాళీ చేయించి డ్రైనేజీల్లో ఉన్న పూడికను తొలగించారు. ఎంపీవో వెంకటేశ్వరరావు, కార్యదర్శులు జైపాల్ రెడ్డి, ఉమామహేశ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రాయిపాడులో హెల్త్‌క్యాంప్

ఆళ్లపల్లి, జూన్ 24: మండలంలోని అనంతోగు, రాయిపాడు గ్రామాల్లో సోమవారం స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ రేవంత్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. అనంతోగు బాలికల ఆశ్రమ పాఠశాలలో ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి విద్యార్థులకు సికిల్‌సెల్ వ్యాధిపై అవగాహన కల్పించారు. అనంతరం రాయిపాడులో 36మందికి డాక్టర్ రేవంత్ వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. సిబ్బంది రమాదేవి, రమేశ్, నరేశ్, శ్రీధర్‌బాబు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మొదుగు నిర్మల**, W/o : **మల్లయ్య**, **వయస్సు : 40** సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 00, బస్వాపురం, కాలకొడిమ, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి యిలాఖా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, దమ్మపేట రెవిన్యూ గ్రామం, దమ్మపేట గ్రామ పంచాయితీ యందు నేను నీకు దాఖలు పరిచిన సర్వే నెం. 1323/3/1/1 మింజామలి (Near H.No. 2–35) దాఖలా ఖాళీ నివేశన స్థల మొత్తం వైశాల్యం. 242.00 చ॥గ॥ / 202.34 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 1261/2024.** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : చాపా బుల్లెమ్మ స్వంత స్థలం, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : సూరంశెట్టి విష్ణు నాగ లక్ష్మి గారి స్థలం, **దక్షిణం** : చాపా బుల్లెమ్మ స్వంత స్థలం.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). TS28TA7034-MAHINDRA JEETHO BS6- 2021. **2).** TS28TA4558-TATA ACE GOLD DIESEL BS6- 2020. **3).** TA28TB0579- BAJAJ RE DIESEL BS6- 2023. **4).** TS28TA8807-TATA INTRA V30 BS6- 2022
Cell:7337394783
H.No. 6-8-100, 2nd Floor, KNR Mansion, Ganesh Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

హై లెవల్ వంతెన ఏర్పాటు చేయాలి

గుండాల, జూన్ 24: మండలంలోని కొడవటంచ గ్రామం దగ్గర కిన్నెరసాని, ఏడుమటకల వాగు కూడలిపై హై లెవల్ వంతెన ఏర్పాటు చేయాలని, ఏడుమలకల వాగు చెక్ డ్యాంపై వేసిన ఇసుక మేటలను తీసివేయాలని సోమవారం కొత్తగూడెంలో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు గ్రామస్తులు వినతి పత్రం అందించారు. జడ్పీటీసీ వాగబోయిన రామక్క, కొడవటంచ గ్రామస్తులు కలెక్టర్‌ను కలిసి గ్రామంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఆయా గ్రామస్తులు పర్శిక రవి, పటేల్ యానయ్య, ఈసం మల్లయ్య, వజ్జ మంగయ్య, చీమల వసంతారావు, నవీన్, ఈసం రమేశ్, మోకాళ్ల సుధాకర్, ఈసం గోపయ్య, చీమల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పాయం వెంకటలక్ష్మి**, W/o : **కొర్స మత్యాల రావు**, D/o : **పాయం పోతురాజు**, **వయస్సు : 36** సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : 10–10T/07, వాగొడ్డుగూడెం, అశ్వారావుపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి యిలాఖా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, అశ్వారావుపేట రెవిన్యూ గ్రామ పరిధిలో చేరిన ఊట్లపల్లి గ్రామ పంచాయితీ, ఊట్లపల్లి గ్రామ కంఠం దాఖలా వాగొడ్డుగూడెం యందు నేను నీకు దఖలు పరిచిన పాత ఇంటి నెం. 10–10నకు సరియగు కొత్త ఇంటి నెం. 10–10T/07 (Ass.No. 241) దాఖల ACC కప్పుతో కూడిన ఇల్లు అందుకు అనుబంధమైన ఖాళీ స్థలంతో సహా గల దాని మొత్తం వైశాల్యం. 148.05 చ॥గ॥ / 123.78 చ॥మీ॥, ఇందులో నిర్మాణమైన ACC కప్పుతో కూడిన ఇల్లు కట్టుబడి వైశాల్యం. 685.64 చ॥అ॥, **డాక్యుమెంట్ నెం. 1220/2024.** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : కొర్స చిన్న రాముడు గారి ఇల్లు, **ఉత్తరం** : పుంజ నన్నప్ప గారి ఇల్లు, **దక్షిణం:** గ్రామ పంచాయితీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందాలి

మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ కంచర్ల

కొత్తగూడెం టౌన్, జూన్ 24 : ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా చూడాలని జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. జిల్లాలోని బూర్గంపాడు మండల పరిషత్ కార్యాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందితో సమావేశమై కార్యాలయ నిర్వహణ, సమస్యలను ఎంపీడీవోను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో ఖాళీ అయిన అటెండర్ పోస్టును వెంటనే భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో జమల్‌రెడ్డి, ఎంపీవో సునీల్‌కుమార్, సూపరింటెండెంట్ రవీందర్, ఏపీవో విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ రఘు, టైపిస్టు మాధవి, కార్యాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

నోట్ పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

బూర్గంపాడు, జూన్ 24: ప్రతీ విద్యార్థి చిన్ననాటి నుంచి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం మదర్ ఎన్‌జీవో నిర్వాహకులు మాగంటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోంపల్లి పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. అనంతరం మాగంటి వెంకటేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం మోహన్, రవి, తిరుపతమ్మ, మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, పండగ రాములు, గాదె నర్సిరెడ్డి, మోరంపల్లి బంజర్ మాజీ ఉప సర్పంచ్ లక్ష్మీ నారాయణరెడ్డి, బత్తుల కొండారెడ్డి, బోరం సంపత్‌కుమార్, నస్కూరి క్రాంతి కుమార్, కనుకు మోహన్‌రావు, పెంకె నరేంద్రబాబు, బోరం రవి పాల్గొన్నారు.

పద్మశ్రీ రామచంద్రయ్యకు నివాళి

భద్రాచలం, జూన్ 24: పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతూ మణుగూరులో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య సోమవారం కూనవరంలోని ఆయన స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళి అర్పించిన వారిలో ఎండీ నవాబ్, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బీమ్లాతండాలో అధ్వానంగా రోడ్లు

బీమ్లాతండాలో చిత్తడిగా మారిన రహదారి

జూలూరుపాడు, జూన్ 24: మండలంలోని పాపకొల్లు పంచాయతీ పరిధి బీమ్లాతండా డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయంలో చినుకుపడితే రోడ్లన్ని చిత్తడిగా మారుతున్నాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో నీరు ఆగి రోడ్లన్నీ బురదమయంగా మారడంతో అడుగుపెట్టలంటే అడుసు తొక్కాల్సిన పరిస్థితి ఏర్పడిం